AIDS info net www.aidsinfonet.org

# పిల్లలు మరియు హెచ్.ఐ.వి

# CHILDREN AND HIV

Fact Sheet No. - 612

## హెచ్.ఐ.వి పిల్లలో ఎంత ప్రమాదకరం?

గర్భవతులకు మంచి వైద్య సదుపాయం మరియు యాంటీ రిట్రోవైరల్ మందు అందుబాటులో వున్న చోట పిల్లలకు హెచ్.ఐ.వి రాదు. మొత్తం ప్రపంచంలో 2007 నాటికి 2 మిలియన్‌ల పిల్లలు హెచ్.ఐ.వి వ్యాధి బారినపడ్డారు.

అమెరికాలో 13 సంవత్సరముల కన్నా తక్కువ వయస్సు ఉన్న వారిని చిన్న పిల్లలుగా నిర్ణయించినారు. ఆరోగ్య పరిశోధనలో అమెరికాలో 1992 నాటి 1000 మంది పిల్లలకి హెచ్.ఐ.వి ఉన్నట్లుగా నిర్ణయించ బడినది.

హెచ్.ఐ.వి ఉన్న తల్లులకు పుట్టే కొంత మంది పిల్లలకు హెచ్.ఐ.వి వస్తుంది. రక్త మార్పిడి చేయుట వలన కూడా హెచ్.ఐ.వి వస్తుంది. కనుక రక్తమార్పిడి చేసే ముందు ఆ రక్తం మీద అవసరమైన పరీక్షలు చేసి హెచ్.ఐ.వి సంక్రమణం లేని రక్తాన్ని మాత్రమే రక్త మార్పిడికి ఉపయోగించాలి. పిల్లలు కావాలనుకున్న హెచ్.ఐ.వి తల్లులు, గర్భవంతులు ఏ.ఆర్.వి వైద్యం నిర్ణీత సమయంలో తప్పనిసరిగా వాడాలి. అందువలన తల్లి నుండి పిల్లలకు సోకే హెచ్.ఐ.వి 85% అరికట్టవచ్చు. (మరింత సమాచారం కోరకు 111 సమాచార పత్రం చూడండి) హెచ్.ఐ.వి సంక్రమణ ఉన్న తల్లులకు పుట్టబోయే పిల్లలకు హెచ్.ఐ.వి వస్తుంది. గర్భవతులుగా ఉన్నప్పుడు సరిఅయిన వైద్యం తీసుకోనందువలన పిల్లలకు హెచ్.ఐ.వి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గర్భవంతిగా ఉన్నప్పుడు ఏ.ఆర్.వి వైద్యం తీసుకొనక పోతే, పసిపిల్లలకు తల్లిపాలు ఇవ్వటం వలన పరీక్షలు చేయకుండా పిల్లలో రక్త మార్పిడి వలన చిన్న పిల్లలో హెచ్.ఐ.వి వస్తుంది.

## పెద్దవారికి పిల్లలకు ఎటువంటి తేడాలు వుంటాయి :

పిల్లలో రోగనిరోధక శక్తి అప్పుడప్పుడే తయారు అవుతుంది. పిల్లలపైన హెచ్.ఐ.వి ప్రభావం వేరుగా ఉంటుంది. సిడి4 సంఖ్య మరియు క్రిముల సంఖ్య పిల్లలో చాలా ఎక్కువగా ఉంటుంది. కొత్తగా జన్మించిన పసి పిల్లలలో వైరల్/క్రిముల సంఖ్య 4 లేదా 5 సంవత్సరాల వయస్సు వరకు తగ్గుతూ ఉంటుంది. ఆ తరువాత స్థిరపడుతుంది.

ఏ.ఆర్.వి వైద్య ప్రభావం కూడా పిల్లలలో వేరుగా ఉంటుంది. వారిలో సిడి4 కణాల సంఖ్య చాలా తొందరగా పెరిగిపోతుంది మరియు అనేక రకాల సిడి4 కణాలు వస్తాయి. పెద్ద వారికన్నా పిల్లలు వ్యాధి ప్రభావం నుండి తొందరగా కోలుకుంటారు.

పిల్లల శరీరంలో కొవ్వు మరియు నీరు చాలా ఎక్కువ శాతం ఉంటుంది. ఇది తీసుకునే మందుల మీద ప్రభావం చూపుతుంది. పిల్లల శరీరంలో జరిగే

జీవప్రక్రియ చాలా ఎక్కువగా ఉంటుంది. వారు పెద్ద అయ్యే కొద్దీ తగ్గుతుంది.

లివరు మందుల మీద పనిచేసి వాటిని బయటకు పంపుచేస్తుంది. పిల్లలలో లివరు పూర్తిగా తయారు కావటానికి చాలా సంవత్సరాలు పడుతుంది. లివరు పూర్తిగా తయారు అయిన తరువాత మందుల పరిమాణములో చాలా మార్పులు చేయవలసి ఉంటుంది. అందువలన పిల్లలకు ఇచ్చే మందుల పరిమాణము చాలా ముఖ్యంగా పాటించాలి. పిల్లలలో ఎముకలు చాలా తొందరగా తయారు అవుతాయి. పెద్దవారిలో ఏ.ఆర్.వి. మందుల ప్రభావం వలన ఎముకలు చాలా బలహీన మవుతాయి. ఈ ప్రభావం కొన్నిసార్లు పిల్లలలో కూడా కన్పిస్తుంది. ఎముకలమీద మరింత సమాచారం కొరకు 557 పత్రం చూడవలెను.

**పిల్లలకు సంబంధించిన పరిశోధనలు:** హెచ్.ఐ.వికి సంబంధించిన పరిశోధనలు పిల్లల మీద చేయుట చాలా కష్టం. అయినప్పటికీ చాలా మంది పిల్లలు మీద పరిశోధనలు జరుపుతున్నారు. ఈ మధ్య కాలంలో పిల్లలకు హెచ్.ఐ.వి రావటం చాలా వరకు తగ్గింది. కనుక పిల్లలలో హెచ్.ఐ.వి కేసులు చాలా తక్కువ కన్పిస్తున్నాయి. కనుక పిల్లలమీద జరిగే హెచ్.ఐ.వి పరిశోధనలు ఆపేస్తున్నారు. ఏమైనా అత్యవసర పరిశోధనలు పెద్దవారి మీద జరుపు తున్నారు. ఈ మధ్య కాలంలో జరిగిన కొన్ని పరిశోధనలలో హెచ్.ఐ.వి ఉన్న తల్లులకు పుట్టిన పిల్లలకు చాలా మానసిక సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది.

**హెచ్.ఐ.వి తో బాధపడుతున్న పిల్లలకు చేయవలసిన వైద్యం:** హెచ్.ఐ.వి ఉన్న పిల్లలను, దీని గురించి తెల్సిన పిల్లల వైద్యునిచేత వైద్యం చేయించాలి.

పిల్లలకు ఇవ్వవలసిన ఏ.ఆర్.టి మందుల మార్గదర్శక సూత్రాలను 2010 లో చివరి సారిగా మార్పు చేశారు.

యాంటీరిట్రొవైరల్ వైద్యం పిల్లలకు చాలా బాగా పనిచేస్తుంది. హెచ్.ఐ.వి వల్ల పిల్లలలో కలిగే మరణాలు చాలా తగ్గినవి. 17 రకాల ఏ.ఆర్.టి మందులు పిల్లలకు వాడుటకు అప్రూవల్ చేశారు. పిల్లలకు వాడుటకు మందులు సరి అయిన పరిమాణం నిర్దేశించే సరిఅయిన మార్గదర్శకాలు లేవు. పిల్లలకు ఇచ్చే మందుల పరిమాణం వారి యొక్క బరువు మీద ఆధారపడి ఉంటుంది. ఇంకొక పద్ధతిలో పిల్లల బరువు ఎత్తు ఆధారంతో మందుల పరిమాణాన్ని నిర్ణయిస్తారు.

కొన్ని సార్లు పిల్లల యొక్క పెరుగుదల ఆధారంగా ముందుల పరిమాణాన్ని నిర్ణయిస్తారు. పైన చెప్పిన విధంగా పిల్లలకు ఇచ్చే మందుల పరిమాణం అనేక కోణాల మీద ఆధారపడి ఉంటుంది. పిల్లలకు మందులు వాడేటప్పుడు వారి పెరుగుదల ఆధారంగా వారికి ఇచ్చే మందుల పరిమాణం ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ ఉండాలి.

పసిపిల్లలకి, మరీ చిన్న పిల్లలకి మందులు ఇచ్చేటప్పుడు వారికి అనుకూలంగా మార్పుచేసి ఇస్తారు. వీరికి ఇచ్చే మందులు ద్రవరూపంలోకాని పొడిరూపంలోకాని వస్తాయి కొన్ని మందులు చిన్న చిన్న గింజల రూపంలో వస్తాయి. కొన్ని మాత్రలు

పొడిచేసి ఆహారంలో కాని నీటిలో కాని కలిపి ఇవ్వవచ్చును. మందులు మాత్రల రూపంలో తీసుకోగల్గిన వారికి చాలా రకాల మందులు ఉన్నాయి. వైద్యులు కొన్నిసార్లు పెద్దలకు ఇచ్చేమందులను చిన్నచిన్న ముక్కలుగా చేసి పిల్లలకు ఇస్తారు. ఈ విధానంలో కొన్నిసార్లు కావలసిన పరిమాణం కన్నా మందు తగ్గిపోవచ్చు, మరియు మందులు హెచ్చు, తగ్గులు అవ్వవచ్చు.

పిల్లలకు వైద్యం ఎప్పుడు మొదలు పెట్టాలో తెల్సుకొనుట చాలా కష్టం. తొందరలో వైద్యం మొదలు పెట్టుట వలన వారిలో రోగ నిరోధక శక్తి పాడవం నుండి నిరోధించవచ్చు. వైద్యం లేటుగా మొదలు పెట్టట వలన కూడా కొన్నిసార్లు వారి ఆరోగ్యం మీద మందుల ప్రభావం తక్కువ ఉంటుంది. ఒక్కోక్కసారి మందులు త్వరగా మొదలుగా పెట్టక పోతే హెచ్.ఐ.వి సంబంధించి వచ్చే ఇతర అవకాశ వ్యాధులు తొందరగా వస్తాయి. వైద్యం తీసుకొనక పోవుట వలన 20 శాతం మంది పిల్లలు చనిపోతారు లేదా హెచ.ఐ.వి ఒక సంవత్సరం లోపు ఎయిడ్స్‌గా మారుతుంది. విదేశాలలో చాలా మంది హెచ్.ఐ.వి సోకిన పిల్లలు మూడు నెలల వయస్సులోనే వైద్యం మొదలు పెడతారు.

పిల్లలలో వైద్యం మధ్యలో ఆపకుండా ఉండుట: చిన్న పిల్లలలో వైద్యం మధ్యలో ఆపకుండా ఉండుటకు తల్లి, తండ్రులకు పిల్లలకు కూడా సహకారం కావలసి ఉంటుంది. చాలా మంది పిల్లలకు వైద్యం మధ్యలో ఎందుకు ఆపరాదో తెలియదు మరియు మందులు వేసుకొనుటకు ఇష్టపడరు. మందుల వలన కలిగే ఇతర ప్రభావాలను కూడా తట్టుకోలేరు.

సాధారణంగా ఈ పిల్లల తల్లితండ్రులు కూడా ఇదే వ్యాధితో బాధపడ్తూ ఉంటారు. కనుక వారి సమస్యలు వారికి వుంటాయి మరియు వారు మందులు తీసుకునే సమయం వీరు మందులు తీసుకునే సమయం వేరు వేరు ఉంటాయి. మరియు ఏ.ఆర్.వి. మందులు చాలా వెగటుగా ఉంటాయి. అందువలన పొట్టలోనికి ట్యూబు పెట్టి మందులు ఎక్కించవలసి వస్తుంది చాలాసార్లు.

**ముగింపు సమాచారం :** గర్భవతులకు మంచి మందులు, మంచి వైద్య సదుపాయం అందుబాటులో ఉన్న చోట పిల్లలకు ఈ వ్యాధి సోకకుండా కావలసిన జాగ్రత్తలు తీసుకొనవచ్చును. హెచ్.ఐ.వి సంక్రమణం ఉన్న పిల్లలకు వైద్యం చేయుట కష్టంతో కూడిన పని. పిల్లలకు అన్ని రకాల ఏ.ఆర్.వి మందులు ఇవ్వలేము. వారికి ఇవ్వవలసిన మందుల పరిమాణం ఎప్పూడూ మారుతూ ఉంటుంది. దాని గురించి తెల్సుకొనుట చాలా కష్టం. మందుల వల్ల కలిగే ప్రభావాలు పిల్లలు భరించలేరు మరియు సమయానుసారంగా మందులు తీసుకొనలేరు.

అయినప్పటికీ పిల్లలో రోగనిరోధక శక్తి తయారు అవుతూ ఉంటుంది. కనుక హెచ్.ఐ.వి వలన కలిగే హాని నుండి సులువుగా కోల్కొన గలుగుతారు. ఈ వ్యాధి గురించి బాగా అనుభవం ఉన్న పిల్లల వైద్యుని చేత వైద్యం చేయించవలెను.